ఆకులో ఆకునై పువ్వులో పువ్వునై

కొమ్మలో కొమ్మనై నును లేతరెమ్మనై

ఈ అడవి దాగిపోనా హా ఎటులైనా ఇచటనే ఆగిపోనా

గలగలని వీచు చిరుగాలిలో కెరటమై

జలజలని పారు సెల పాటలో తేటనై

పగడాల చిగురాకు తెరచాటు చేటినై

పరువంపు విడిచేడే చిన్నారి సిగ్గునై -

ఈ అడవి దాగిపోనా హా ఎటులైనా ఇచటనే ఆగిపోనా-

తరులెక్కి ఎలనీలి గిరినెక్కి మెలమెల్ల

చగలెక్కి జలదంపు నీలంపు నిగ్గునై

ఆకలా దాహమా చింతలా వంతలా

ఈ తరలీవెర్రినై ఏకతమా తిరుగాడ -

ఈ అడవి దాగిపోనా హా ఎటులైనా ఇచటనే ఆగిపోనా—

www.telugulyrics.org



Contributed By: Sarala Bulusu